మరిన్ని వార్తలు ntnews.comలో చూడగలరు

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ-టెండర్ కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా) PUB/0130

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున Dy.CEE/ GS/SC, సికింద్రాబాద్ వారు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు

క్ర.సం.01 NIT No: CE-29-GSU-ELEC-13-2023-24, టెండరు నం. CE-29-GSU-ELEC-13-2023-24, తేది: 09.02.2024. పని పేరు: 1. వాడి ఎండ్ వైపు C.C.L లైన్‌కు తాండూర్ స్టేషన్ వద్ద వై-కనెక్టివిటీ ఏర్పాటు చేయుట-TRD ఏర్పాట్లు. 2. VKB-PRPL సెక్షన్‌పై వికారాబాద్ - సాదాశివపేట రోడ్ స్టేషన్ల మధ్య ఎర్రవల్లి కొత్త క్రాసింగ్ స్టేషన్ వద్ద ప్రతిపాదిత యార్డ్ ఏర్పాట్లు-TRD ఏర్పాట్లు. 3. VKB-PRPL సెక్షన్-VKB-SSPD రోడ్ మధ్య ప్రతిపాదిత కొత్త క్రాసింగ్ స్టేషన్ -ఎలక్ట్రికల్ ఏర్పాట్లు. 4. తాండూర్ - వాడి ఎండ్ వైపు CCL లైన్‌కు తాండూర్ స్టేషన్ వద్ద వై-కనెక్టివిటీ ఏర్పాటు చేయుట- ఎలక్ట్రికల్ ఏర్పాట్లు. టెండరు వ్యయం: రూ. 46751828.36/-, పూర్తి చేయు కాలం: 12 నెలలు, ముగింపు తేది: 04-03-2024న 15.00 గం.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ http://ireps.gov.inకు లాగిన్ కాగలరు.
2) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
3) బయానా ధరను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
5) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణల (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు..

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, గతి శక్తి, సికింద్రాబాద్

ఇ-టెండరు నం. Dy.CE-GS-BZA-29-2023-24 తేది:12.02.2024 PUB/0131

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్, గతి శక్తి, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడవారు ఓపెన్ టెండరు/ రెండు ప్యాకెట్ల టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.01 టెండరు నం: Dy. CE-GS-BZA-29-2023-24, తేది: 10.02.2024, పని వివరణ: BZA డివిజన్ - GDR - BZA సెక్షన్– ఒంగోలు-సూరారెడ్డి పాలెం స్టేషన్ల మధ్య Rly. Km 289/40-42 వద్ద LC No.207 స్థానంలో రోడ్ అండర్ బ్రిడ్జి నం. 583A ప్రతిపాదిత నిర్మాణం. IRPSMID No. 11.06.30.16.1.55.002. టెండరు విలువ : రూ. 157068393.10, బయానా: రూ. 935400, టెండరు ఫారం ధర: రూ. లేదు. పూర్తిచేయు కాలం: 09 నెలలు, ముగింపు తేది & సమయం: 04.03.2023న 15.00 గం.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ https://ireps.gov.inకు లాగిన్ కండి.
2) బయానా డిపాజిట్ మరియు టెండర్ డాక్యుమెంట్ ధర యొక్క చెల్లింపు IREPS నందు ఆన్‌లైన్‌పై ఏర్పాటు చెయ్యబడిన నెట్ బ్యాంకింగ్/ పేమెంట్ గేట్‌వే ఫెసిలిటీల ద్వారా మాత్రమే జరుపవలెను (లేదా) సీనియర్ డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్, ద.మ. రైల్వే, విజయవాడ పేరున బిడ్ సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ గ్యారంటీ స్వయంగా దాఖలుచేయాలి.
3) టెండరు దాఖలు చేయు/బిడ్డింగ్ కాలవ్యవధిలో అనగా టెండరు ముగింపుకు ముందస్తుగా పదిహేను రోజుల్లోగా టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చెయ్యాలి.
4) టెండరు దాఖలుచేయు/బిడ్డింగ్ కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీ చెయ్యబడును) కొరకు గమనించగలరు.

చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్, గతి శక్తి, విజయవాడ

టెండరు ప్రకటన PUB/0132

టెండరు నం.లు 44-OEW-23-24-Sr.DEE-M-HYB కొరకు.
భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తూ Sr.DEE/M/HYB వారు దిగువ టెండర్ల నిమిత్తం ఇ-టెండర్లు కోరుచున్నారు. ముగింపు తేది: 07-03-2024, 15.00 గం. బిడ్డర్లు తమ ఒరిజినల్/రివైజ్డ్ బిడ్లను ముగింపు తేదీ మరియు సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలుగుతారు. ఈ టెండరు నిమిత్తం మ్యాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు అలా అందిన ఏదైనా మ్యాన్యువల్ ఆఫరు తిరస్కరించబడుతుంది.

క్ర.సం.01, టెండరు నం. 44-OEW-23-24-Sr.DEE-M-HYB, పని వివరణ: హైదరాబాద్ డివిజన్: (1) HYB డివిజన్‌లో APFC ప్యానెల్స్ ఏర్పాటు. (2) BLDC ఫ్యాన్లతో కన్వెన్షనల్ సీలింగ్ ఫ్యాన్ల స్థాయి పెంపుదల. సుమారు వ్యయం: రూ. 2,51,70,750/-, బయానా: రూ. 2,75,900/- పూర్తిచేయు కాలం: 9 నెలలు, ముగింపు తేది: 07-03-2024.

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in
టెండరు పూర్తి వివరాలు చూసేందుకు నోటీసు బోర్డు ఉంచు ప్రదేశం: Sr.DEE/M/HYB కార్యాలయం, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్-500071.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ హైదరాబాద్

టెండరు నం. C_SG_36_487 తేది: 02/02/2024 PUB/0139

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు 26.02.2024న 15.00 గంటల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా దిగువ పనుల కొరకు బహిరంగ టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం. 01, టెండరు నం. C_SG_36_487 తేది: 02.02.2024, పని పేరు: SCR/ కనీస ఆవశ్యక వసతులు – ఎనిమిది స్టేషన్లు (BDCR, MABD, MDR, ZN, ZB, PDPL, MCI & YADD) వద్ద 12మీ. ఫుట్ ఓవర్ బ్రిడ్జిలకు సంబంధించి టెలికాం ఎక్స్‌ప్యాన్షన్. సుమారు విలువ: రూ. 71,86,604/-, బిడ్ సెక్యూరిటీ/బయానా: రూ. 1,43,700/-, టెండరు బుక్ ధర: రూ. 0/-

తదుపరి వివరాలకు వెబ్‌సైట్ www.ireps.gov.in ను దర్శించండి, బిడ్ సెక్యూరిటీ/బయానాను GCC 2022 ప్రకారం చెల్లించాలి.

* IRSGCC-2022 ప్రకారం, ఇ-టెండరు ఫారాలు టెండరుదారులందరికీ ఉచితంగా జారీ చేయబడును. (Ref: IRGCC 2022 పార్ట్-I, క్లాజ్-3)

A0155 సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, సికింద్రాబాద్

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in దర్శించండి.

అమ్మకు అపురూప కానుక

- పదోతరగతి విద్యార్థి అద్భుత సృష్టి
- తల్లి కష్టాన్ని చూడలేక పవర్‌లూం క్లాత్ ఫోల్డింగ్ యంత్రం ఆవిష్కరణ
- కేవలం రూ.2 వేల ఖర్చుతో తయారీ
- అభినందించిన కలెక్టర్ అనురాగ్ జయంతి
- పేటెంట్ కోసం యంత్రాన్ని టీవర్క్స్‌కు తరలించాలని యంత్రాంగానికి ఆదేశం

క్లాత్ ఫోల్డింగ్ మెషిన్ గురించి కలెక్టర్ అనురాగ్ జయంతికి వివరిస్తున్న విద్యార్థి హేమంత్

సిరిసిల్ల కలెక్టరేట్, ఫిబ్రవరి 12: వారిది నేత కార్మిక కుటుంబం. తల్లిదండ్రులు రోజంతా పని చేస్తేనే ఇల్లు గడుస్తుంది. పనిచేయడం ఒక ఎత్తు అయితే పవర్‌లూంపై ఉత్పత్తి అయ్యే క్లాత్ ఫోల్డింగ్ చేయడం మరో ఎత్తు. ఈ క్రమంలో అమ్మానాన్న కష్టాన్ని కండ్లారా చూసిన కొడుకు చలించిపోయాడు. ఈ బాధలు తన తల్లికే కాదు మరెవరికీ రావొద్దని భావించాడు. చదువుతున్నది పదోతరగతే అయినా రెండు నెలలు కష్టపడి అద్భుతాన్నే ఆవిష్కరించాడు సిరిసిల్ల పట్టణం గణేశ్ నగర్‌కు చెందిన జక్కని హేమంత్. తన లోని సృజనాత్మకతకు పదును పెట్టి టీచర్ల సాయంతో కేవలం రూ.2 వేల వ్యయంతో ఓ యంత్రాన్ని ఆవిష్కరించి పలువురు ప్రశంసలు అందుకుంటున్నాడు. సోమవారం కలెక్టర్ అనురాగ్ జయంతి సైతం అభినందించారు.

రెండు నెలల కష్టానికి ఫలితం

సిరిసిల్ల పట్టణం గణేశ్‌నగర్‌కు చెందిన జక్కని జ్ఞానేశ్వర్, రూప దంపతులు. వీరిది పేద కుటుంబం. నేత కార్మిక వృత్తే వీరి జీవనాధారం. పవర్‌లూంపై నేస్తూ కుటుంబాన్ని పోషించుకునే వారు. వీరికి పూనం, హేమంత్, కీర్తి సంతానం. హేమంత్ రెండో వాడు. హేమంత్ సిరిసిల్ల శివనగర్‌లోని కుసుమ రామయ్య బాలుర హైస్కూల్‌లో పదోతరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు పవర్‌లూంపై ఉత్పత్తి చేసిన బట్ట మడత పెట్టేందుకు ఇబ్బందులు పడుతుండటం, కాళ్ల, నడుం నొప్పులతో బాధపడటం బాల్యం నుంచే చూశాడు. అంతలోనే కరోనా రావడం, తండ్రి మృతిచెందడంతో కుంగిపోయాడు. తాను అనుకున్నది చేయాలని అనుకున్నాడు. తన ఆలోచనను ఉపాధ్యాయులతో చెప్పాడు. వారి సలహాలు, సూచనల మేరకు దాదాపు రెండు నెలల పాటు కష్టపడి రూ.2 వేల వ్యయంతో చిన్న మోటర్, సెన్సర్, చక్రాలు, చైన్ సాయంతో పవర్‌లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మెషిన్‌ను తయారు చేశాడు. ఇన్నిరోజులు బట్టలు మడతపెట్టేందుకు తన తల్లికి గంటకుపైగా సమయం పట్టగా, ఈ యంత్రంతో కేవలం 10 నిమిషాల్లోనే పని పూర్తవుతున్నదని హేమంత్ చెప్పాడు.

కలెక్టర్ అభినందన..

హేమంత్ సోమవారం కలెక్టరేట్ ఆవరణలో ఈ యంత్రాన్ని ప్రదర్శనకు ఉంచారు. కలెక్టర్ అనురాగ్‌జయంతి పరిశీలించి, దాని వినియోగం గురించి తెలుసుకొని విద్యార్థిని అభినందించారు. హేమంత్‌ను, ఎగ్జిబిట్ గైడ్ టీచర్ పాకాల శంకర్‌గౌడ్‌ను టీవర్క్స్ తీసుకెళ్లడానికి ఏర్పాట్లు చేయాలని డీఈవో రమేశ్‌కుమార్‌ను కలెక్టర్ ఆదేశించారు.

మరో ఆటోడ్రైవర్ ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి...

అత్తగారి ఊరైన జగిత్యాల జిల్లా నమిలికొండకు వెళ్లాడు. అక్కడే అద్దె ఇంట్లో ఉండేవాడు. కరీంనగర్‌లోని ఓ ఫైనాన్స్ నుంచి అప్పు తీసుకొని ఆటో కొనుగోలు చేశాడు. ఆటో కూడా బాగా నడవడంతో అప్పులు తీర్చేశాడు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలల కిందట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో కష్టాలు మొదలయ్యాయి. గిరాకీ లేకపోవడంతో కుటుంబ పోషణ కోసం మళ్లీ ఫైనాన్స్‌లో అప్పు తెచ్చాడు. ఆర్థిక ఇబ్బందులతో రెండు నెలల కిస్తీ కట్టలేదు. గత శుక్రవారం ఫైనాన్స్ వారు ఇంటికి వచ్చి ఆటో తీసుకెళ్లారు. దీంతో మనస్తాపం చెందిన మదన్ అదేరోజు ఉరేసుకున్నాడు. భార్య పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్లడంతో ఈ ఘటన బయటకు రాలేదు. సోమవారం ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుండటంతో చుట్టుపక్కల వాళ్లు తలుపులు బద్దలుకొట్టి లోనికి వెళ్లగా దులానికి విగత జీవిగా వేలాడుతూ కనిపించాడు. వారు అతని భార్యకు సమాచారం అందించగా అక్కడి చేరుకొని భోరున విలపించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అసెంబ్లీలో మార్ఫింగ్ వీడియో ప్రదర్శనా?

- ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం
- పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయాలి
- బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సతీశ్‌రెడ్డి డిమాండ్

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ): నిండు సభలో కాంగ్రెస్ పార్టీ ఓ మార్ఫింగ్ వీడియోను ప్రదర్శించడం అత్యంత దారుణమైన విషయమని, దీనిపై వెంటనే సైబర్ క్రైం పోలీసులు చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తప్పులు అబద్ధాలు వల్లవేసి, అబద్ధపు వీడియోలు ప్రసారం చేసి సభ గౌరవాన్ని, మర్యాదను కాంగ్రెస్ ప్రభుత్వం మంటగలిపిందని సోమవారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్ఫింగ్ వీడియోను అధికారికంగా అసెంబ్లీలో చూపించి.. సభను, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసిన మంత్రిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సైబర్ క్రైం అధికారులు దీనిని సుమోటోగా కేసు బుక్ చేయాలని కోరారు. వాస్తవాలు చెప్పేందుకు ప్రయత్నించిన మాజీ మంత్రి హరీశ్‌రావును మాట్లాడకుండా సీఎం, మంత్రులు అడ్డుకున్న తీరు దారుణమని పేర్కొన్నారు. మార్ఫింగ్ వీడియోపై స్పీకర్ స్పందించి.. నిజానిజాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

వేటగాళ్ల ఉచ్చుకు ఇద్దరి బలి

- కాటారంలో గ్రేహౌండ్స్ కమాండో, గోవిందరావుపేటలో మరో వ్యక్తి మృతి
- వన్యప్రాణుల వేటకు దుండగుల పన్నాగం

ప్రవీణ్ (ఫైల్)

రమేశ్ (ఫైల్)

కాటారం/గోవిందరావుపేట, ఫిబ్రవరి 12: వన్యప్రాణుల వేటకు దుండగులు విద్యుత్తు తీగలతో బిగించిన ఉచ్చుకు ఇద్దరు బలయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్న గ్రేహౌండ్స్ కమాండో, ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో ఓ ప్రైవేట్ ఉద్యోగి మరణించారు. ఈ రెండు ఘటనలు కూడా ఆదివారమే జరిగాయి. వివరాలు ఇలా.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం అటవీ ప్రాంతంలో మావోయిస్టుల సంచారం, మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులు మేడిగడ్డ పర్యటనకు వస్తుండటంతో జాతీయ రహదారి వెంట కాటారం శివారు అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో ఆదివారం రాత్రి ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం రాజోలుగూడ గ్రామానికి చెందిన 2012 బ్యాచ్ గ్రేహౌండ్స్ విభాగం జూనియర్ కమాండర్ ఆడే ప్రవీణ్ (34) సెర్చింగ్ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. ఈ క్రమంలో వేటగాళ్లు ఏర్పాటు చేసిన విద్యుత్తు తీగలకు ప్రమాదవశాత్తు తగలడంతో షాక్‌కొట్టింది. గ్రేహౌండ్స్ కమాండోలు ప్రవీణ్‌ను 108 అంబులెన్స్‌లో భూపాలపల్లికి తరలిస్తుండగా మృతి చెందాడు. అయితే విద్యుత్తు ఉచ్చు బిగించిన వారిలో ఒకరిని గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకోగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నట్టు సమాచారం.

కానిస్టేబుల్ ప్రవీణ్ కుటుంబాన్ని ఆదుకొంటాం

హైదరాబాద్ : గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. కూంబింగ్ క్రమంలో ఈ ఘటన జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రవీణ్ కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు.

ములుగు జిల్లాలో..

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం దుంపిల్లగూడేనికి చెందిన పిండి రమేశ్ (28) ప్రైవేట్ ఉద్యోగి. తన స్నేహితుడు అనిల్‌కు చెందిన గొర్రెలు తప్పిపోవడంతో వెతకడానికి ఆదివారం సాయంత్రం అడవిలోకి వెళ్లారు. అక్కడ వేటగాళ్లు జంతువులను చంపేందుకు అమర్చిన విద్యుత్తు తీగలకు రమేశ్ తగిలి అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. రమేశ్‌కు ఐదు నెలల క్రితమే పెండ్లి అయింది. ఆ కుటుంబంలో అతడు ఒక్కడే సంతానం. ఈ ఘటనతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొన్నది.

నల్లమల రచయితకు నేపాల్ ఆహ్వానం

అమ్రాబాద్, ఫిబ్రవరి 12 : ప్రపంచ సామాజిక వేదిక సదస్సుకు నల్లమల రచయిత ఎంపికయ్యారు. ఈనెల 15 నుంచి 19 వరకు నేపాల్ రాజధాని కఠ్మాండ్ నగంలో జరిగే డబ్ల్యూఎస్ఎఫ్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాధవానిపల్లి గ్రామ యాక్షనైడ్ సంస్థ నుంచి రచయిత చెవ్వ రఘుపతిరావుకు అవకాశం దక్కింది. ఇందులో వివిధ దేశాలు, రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొంటారని, ప్రధానంగా మానవ హక్కుల పరిరక్షణ, దళిత, మహిళా హక్కులు, లిబరలైజేషన్, ప్రైవేటు, గ్లోబలైజేషన్‌తోపాటు అనేక అంశాలపై ప్రతినిధులు ప్రసంగిస్తారని రఘుపతిరావు తెలిపారు.

మానవత్వం మరిచిన మనిషి

- పెట్రోల్ అయిపోయినా ర్యాపిడో బైక్ దిగని కస్టమర్
- బంక్ దాకా నెట్టుకుంటూ తీసుకెళ్లిన బైక్ రైడర్

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 12 (నమస్తేతెలంగాణ): మిట్ట మధ్యాహ్నం.. ఎర్రటి ఎండలో పెట్రోల్ అయిపోవడంతో ఓ వ్యక్తి రోడ్డుపై బైక్ నెట్టుకుంటూ వస్తుంటే.. అయ్యో అని జాలిపడతాం. వీలుంటే కొంత పెట్రోల్ ఇచ్చి సాయం చేస్తాం. లేదంటే కాలు పెట్టి కాస్త బంక్ దాకా తోడ్పాటు అందిస్తాం. కానీ, ఓ వ్యక్తి మానవత్వం మరిచి ప్రవర్తించాడు. వివరాల్లోకి వెళితే.. ఆదివారం మధ్యాహ్నం కూకట్‌పల్లిలో ఒక వ్యక్తి ర్యాపిడో బైక్ బుక్ చేసుకున్నాడు. ర్యాపిడో బైక్‌పై వెళ్తుండగా కొంతదూరం వెళ్లగానే పెట్రోల్ అయిపోయింది. ర్యాపిడో రైడర్ బైక్ దిగి పక్కన ఉన్న పెట్రోల్ బంక్ వరకు నడుచుకుంటూ రావాల్సిందిగా కస్టమర్‌ను విజ్ఞప్తి చేశాడు. అందుకు కస్టమర్ ససేమిరా అని, అలాగే బైక్‌పై కూర్చుండిపోయాడు. గత్యంతరం లేక పొట్టకూటి కూసం ఆ ర్యాపిడో రైడర్ సదరు వ్యక్తిని బైక్‌పై కూర్చోబెట్టుకుని ఎండలో అలాగే నెట్టుకుంటూ పెట్రోల్ బంక్ వరకు తీసుకెళ్లాడు. ఈ ఉదంతాన్ని కొందరు వీడియోతీసి సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో అది వైరలైంది. పలువురు నెటిజన్లు కస్టమర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

లక్షకు కొడుకును అమ్మేసిన తండ్రి

సంగారెడ్డి జిల్లాలో వెలుగులోకి..

గుమ్మడిదల, ఫిబ్రవరి 12: ఓ తండ్రి రెండేండ్ల కొడుకును లక్ష రూపాయలకు అమ్ముకున్న ఘటన సంగారెడ్డి జిల్లాలో సోమవారం వెలుగుచూసింది. గుమ్మడిదల ఎస్సై మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన ఆశిక్ తులసీరామ్ హట్వార్, మాధురి ఇకర్ దంపతులు. వీరు కొన్ని నెలలుగా దోమడుగులో నివసిస్తున్నారు. వీరికి రెండేండ్ల కుమారుడు నాక్ష్ ఉన్నాడు. ఆశిక్ తులిసీరామ్ తన కుమారుడిని అల్లాదుర్గం, గడిపెద్దాపూర్ గ్రామాలకు చెందిన శేరివిఠల్, రాజేశ్వరి సహకారంతో నిజాంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన ముస్తిస్వామి, కల్పనకు లక్ష రూపాయలకు విక్రయించారు. ఈ దంపతులు ప్రస్తుతం దోమడుగులోనే నివాసం ఉంటున్నారు. విషయం తెలుసుకున్న అతడి భార్య మాధురి ఇకర్ సోమవారం గుమ్మడిదల పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించింది. ఎట్టకేలకు తన కొడుకును వాపస్ తెచ్చుకున్నది. తులసీరాంను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్టు ఎస్సై తెలిపారు.

సర్కారు బడిలో ఫీజులా?

- ఒక్కొక్కరు రూ.700 చొప్పున కట్టాలని ఒత్తిడి తెస్తున్నరు
- ప్రజావాణిలో కలెక్టర్‌కు ఓ విద్యార్థిని తల్లిదండ్రుల ఫిర్యాదు
- అలాంటిదేమీ లేదు: డీఈవో జగన్‌మోహన్‌రెడ్డి వివరణ

జగిత్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి/రాయికల్ 12: సర్కారు బడుల్లోనూ ఫీజులు వసూలు చేస్తున్నారని ఓ విద్యార్థిని తల్లిదండ్రులు పేర్కొన్నారు. సోమవారం వారు ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా.. రాయికల్ మండలం కట్కాపూర్‌కు చెందిన ఎండీ ఆస్మా-ఎండీ చాంద్‌పాషా దంపతులకు ఇద్దరు పిల్లలు. వారు కూలీ పనిచేసుకుంటూ జీవిస్తున్నారు. ఆర్థిక పరిస్థితి బాగాలేక పెద్ద కూతురు ఎండీ లాస్యను గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మూడో తరగతి చదివిస్తున్నారు. పాఠశాలలో నలుగురు ఉపాధ్యాయులు ఉన్నా ముగ్గురు విద్యావలంటీర్లను నియమించుకున్నారు. వలంటీర్లకు జీతాల కోసం ఒక్కొక్కరు నెలకు రూ.700 ఫీజు కట్టాలని హెచ్‌ఎం విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నారు. ఫీజు కట్టలేదని తమ కూతురు లాస్యకు హాల్ టికెట్ ఇవ్వకుండా చాలా సేపు ఎండలో నిలబెట్టినట్టు వారు పేర్కొన్నారు. బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్న హెడ్‌మాస్టర్‌పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఫీజులు వసూలు చేయడం లేదు..

కట్కాపూర్ ఎంపీపీఎస్‌లో విద్యార్థుల నుంచి ఎలాంటి ఫీజులు వసూలు చేయడం లేదు. ప్రజావాణిలో ఫిర్యాదు అందిన వెంటనే స్కూల్‌కు వెళ్లాం. పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లితండ్రులను విచారించాం. ఫీజుల వసూలు అనేది అంతా అబద్ధం. డబ్బులు ఎవరూ వసూలు చేయడం లేదని తేలింది. - జగన్‌మోహన్‌రెడ్డి, డీఈవో

ఆదిలాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- సీఎం రేవంత్‌రెడ్డి ఉమ్మడి జిల్లాను దత్తత తీసుకున్నారు
- దేశంలోనే రెండో అతిపెద్ద నాగోబా జాతరకు అన్ని ఏర్పాట్లు చేశాం
- నాగోబా దర్బార్‌లో మంత్రి సీతక్క

నాగోబాకు ప్రత్యేక పూజలు చేస్తున్న మంత్రి సీతక్క

ఉట్నూర్/ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 12 : ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని పంచాయతీరాజ్, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా జాతరలో భాగంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అధ్యక్షతన ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ దర్బార్‌లో మంత్రి మాట్లాడుతూ.. హైటెక్ యుగంలో కూడా సరైన రహదారులు లేవని, అందుకే సీఎం రేవంత్‌రెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకున్నారని తెలిపారు. నాగోబా దేశంలోనే రెండో పెద్ద జాతర అని, అందుకే ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పనిష్మెంట్‌లో భాగంగా అధికారులకు ఈ ప్రాంతానికి బదిలీ చేయొద్దని, అలాంటి వారు గిరిజనులకు ఏం చేయలేరని తెలిపారు. ఇష్టంతో పనిచేసే అధికారులను పంపాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీ సోయం బాపురావు, మాజీ ఎంపీ నగేశ్, కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ గౌష్ ఆలం, ఉట్నూర్ ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో ఖుష్బూ గుప్తా, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్రం ఈశ్వరీబాయి పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లాలో పులి సంచారం అవాస్తవం

ఆనవాళ్లు లేవని అటవీశాఖ స్పష్టీకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ) : నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలో పులి కనిపించిందనే ప్రచారం వాస్తవం కాదని అటవీ శాఖ తెలిపింది. ఈ ప్రాంతంలో పులి సంచారానికి అవకాశం లేదని స్పష్టం చేసింది. ఎడవెల్లి శివారులో పులి కనిపించిందనే వార్తల నేపథ్యంలో జిల్లా అటవీ అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అయితే, పులి సంచారానికి సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు లేవని అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారులతో చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డన్ ఎంసీ పర్గెయిన్ మాట్లాడి వివరాలు తెలుసుకొన్నారు. కొందరు పక్క రాష్ట్రాలకు చెందిన పులి సంచారం వీడియోలను ఈ ప్రాంతానికి చెందినదిగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని, ఆ వార్తలను నమ్మొద్దని అటవీ శాఖ అధికారులు కోరారు. రాష్ట్రంలో ఎక్కడైనా పులితోపాటు, వన్యప్రాణుల సంచారం తెలిస్తే టోల్‌ఫ్రీ నంబర్ 18004255364కు సమాచారం ఇవ్వాలని అటవీశాఖ కోరింది.

16 నుంచి పెరుగనున్న ఉష్ణోగ్రతలు

- గడిచిన 24 గంటల్లో పలు జిల్లాల్లో వర్షం
- స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ వెల్లడి

రాష్ట్రంలో గడిచిన 24 గంటల్లో నమోదైన వర్షపాతం..

జిల్లా	మండలం	ప్రాంతం	వర్షపాతం (మి.మీ.)
నల్లగొండ	నార్కట్‌పల్లి	నార్కట్‌పల్లి	11.8
నిర్మల్	థానూర్	థానూర్	11.3
నిర్మల్	లోకేశ్వరం	లోకేశ్వరం	10.0
హైదరాబాద్	షేక్‌పేట్	గౌతంనగర్	8.5
నిర్మల్	కుబీర్	కుబీర్	8.0
జోగులాంబ గద్వాల	ఉండ్రవెల్లి	ఉండ్రవెల్లి	6.8
నిర్మల్	ముధోల్	ఎద్బిడ్	4.5
ఆదిలాబాద్	థాంసీ	థాంసీ	3.8
భద్రాద్రి కొత్తగూడెం	పినపాక	ఈ బయ్యారం	3.0

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా 16 నుంచి ఉష్ణోగ్రతలు మళ్లీ పెరుగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్టు వాతావరణ నిపుణులు తెలిపారు. ఆదివారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురిసిందని చెప్పారు. నిర్మల్, నల్లగొండ, ఆదిలాబాద్, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాల్లో వర్షం పడిందని, అందుకే ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు. మరోవైపు హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు 33 డిగ్రీలుగా నమోదయ్యాయి. తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ డాటా ప్రకారం.. సోమవారం చాలా ప్రాంతాల్లో 33 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ | ఆరాధన - తార్నాక | నర్తకి ఎ/సి - అల్వాల్
ఎఎఎ - అమీర్‌పేట్ | ఎఎంఆర్ - మౌలాలి | ఎంక్యూబ్ - అత్తాపూర్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | ప్లాటినమ్ - అమీర్‌పేట్ | ఏషియన్‌రాధిక - కాప్రా
ఎఎంబి - గచ్చిబౌలి | సినీ స్క్వేర్ - ఉప్పల్ | జెపి - చందానగర్
డి.ఎస్.ఎల్. - ఉప్పల్ | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి | ఎం.జె.ఆర్ - నారపల్లి
మంత్రామాల్ - అత్తాపూర్
GEETHA FILM DISTRIBUTORS

BLOCKBUSTER నేడే చూడండి

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
వెంకటరమణపద్మావతి - కాచిగూడ | విజేత 70 ఎ/సి - బోరబండ | సినీటౌన్ ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | తాక్కూరి 70 ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి | సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం | SVC శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ | ముక్తా ఎ2 లక్ష్మి 70
మెగా 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | భుజంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల | శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట్ | ఎంఎం ఎ/సి - శంషాబాద్
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ | PVR ఆర్.కె - బంజారాహిల్స్ | PVR ఐకాన్ - హైటెక్ సిటీ | సుధ - శాలిబండ | సినీ స్క్వేర్ - ఉప్పల్ | ఏషియన్‌రాధిక - కాప్రా
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి | మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | లక్ష్మీకళ - మూసాపేట్ | జెపి ఎ/సి - చందానగర్
ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి | PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | స్కైమాల్ - సనత్‌నగర్ | సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఐనాక్స్ - బంజారాహిల్స్ | PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | లులు మాల్ - కూకట్‌పల్లి | మిరాజ్ సినిమాస్ - చందానగర్ | టివోలి - సికింద్రాబాద్ | ఎం.జె.ఆర్ - నారపల్లి
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | PVR గలేరియా - పంజాగుట్ట | CCPL - మల్కాజ్‌గిరి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | విజయలక్ష్మి - ఎల్‌బినగర్ | షా కాంప్లెక్స్ - చింతల్
ఎం.పి.మాల్ - కాచిగూడ | PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | డి.ఎస్.ఎల్. - ఉప్పల్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి | ప్లాటినమ్ - గచ్చిబౌలి
సత్యనెక్లెస్ మాల్స్ - కవాడిగూడ | PVR పివిఆర్ - మూసారంబాగ్ | మంత్రామాల్ - అత్తాపూర్ | ఎఎంఆర్ - మౌలాలి | ఎంక్యూబ్ - అత్తాపూర్ | జిపిఆర్ - కూకట్‌పల్లి
అశోక ఎ/సి - వై.జంక్షన్ | PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | ప్లాటినమ్ - అమీర్‌పేట్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP